ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 08-06-2026 | పేజీలు :08

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి, జూన్ 7(విజన్ ఆంధ్ర)



విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి ,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు (మిగతావార్త 2వ పేజీలో )

## సంక్షేమ పథకాలతో పల్లెల్లో ప్రగతి



### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**మిర్యాలగూడ, జూన్ 07 ( విజన్ ఆంధ్ర ):**
ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పల్లెల్లో ప్రగతి సౌరభాలు వెల్లి విరుస్తున్నాయని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు లో నిర్మాణాలు పూర్తి చేసకున్న 14 ఇందిరమ్మ ఇళ్ళను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్‌లతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలు అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వీటికి తోడు స్థానిక ఎమ్మెల్యే వినూత్న కార్యక్రమాలతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయటం హర్షనీయమన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కార్ దూసుకుపోతుందని ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్, పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ అందించటం, మహిళలకు వడ్డీ లేని రుణాల ద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గం ను రాష్ట్రానికి దిక్సూచిగా చేసేందుకు, ప్రభుత్వాన్నించే పథకాలతో పాటు వినూత్న కార్యక్రమాలతో తన సొంత నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి, గ్రామాల అభివృద్ధి, ఇందిరమ్మ రాజ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో ఎస్ రమణారెడ్డి, డీఎస్పీ కే రాజశేఖర్ రాజు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, సర్పంచ్ పిల్లల సందీప్, ఉప సర్పంచ్ షాలెంరాజు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్

### పొగాకుకు దూరంగా ఉండండి డా.చిలుకూరి రామకృష్ణ ప్రసాద్

చందూరు,జూన్7 (విజన్ ఆంధ్ర)



స్టార్ హాస్పిటల్స్,హైదరాబాద్ సౌజన్యంతో,స్థానిక చందూరు మున్సిపాలిటీ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్‌ను గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించారు.ఈ క్యాంప్‌లో చందూరు వాస్తవ్యులు డా. చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ శిక్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులురిడా.శిరీష శిబ్రెస్ట్ సర్జరీ స్పెషలిస్టరి సుమారు 150 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

**పొగాకు మానేయండి: డా. చిలుకూరి రామకృష్ణ ప్రసాద్...**

డా.చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పొగాకు క్యాన్సర్‌కు ప్రధాన కారకమని, పొగాకు వాడకం వల్ల నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు.కావున ప్రజలందరూ పొగాకును విడనాడాలని సూచించారు. క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తిస్తే భయపడాల్సిన అవసరం లేదని, సకాలం లో చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని ఆయన అన్నారు.ఈ క్యాంప్‌లో మహిళలు ఎక్కువగా (మిగతావార్త 2వ పేజీలో )

## లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట, జూన్ 07 (విజన్ ఆంధ్ర):**
ఈనెల 20 తేది రోజు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిభందనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ ఇలా రాజిపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ చేసుకోవచ్చు అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరు గుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.




## పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : సర్వోత్తమ్ రెడ్డి

చివ్వేంల జూన్ 07 (విజన్ ఆంధ్ర)



రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి దశలవారీగా పక్కా ఇల్లు మంజూరు చేసి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం చివ్వేంల మండలంలోని తుల్జారావుపేట గ్రామంలో లావురి బేబీ నాగరాజు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో(మిగతావార్త 2వ పేజీలో )

## ప్రతి ఒక్కరూ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి

**భువనగిరి జూన్ 7(విజన్ ఆంధ్ర):**



ఏ దేశంలో జీవించిన పుట్టిన నేలగడ్డ మాతృభాష అయిన తెలుగు భాషను మరో వద్దని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బోనగిరి పట్టణ కమిటీ చైర్మన్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి కోరారు. భువనగిరి పట్టణ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ చైర్మన్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి అమెరికాలో గత నాలుగు నెలలుగా విశేష విద్యా, సామాజిక సేవలు అందించారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం, డల్లాస్ జిల్లా పరిధిలోని మెలిస్సా గ్రామంలో నివసిస్తున్న తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రవాస భారతీయ విద్యార్థులకు ఆయన "మనాబడి" కార్యక్రమం ద్వారా తెలుగు భాషను బోధించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తాము ఏ దేశంలో ఉన్నప్పటికీ తమ మాతృభాష అయిన తెలుగును మరువకూడదని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, దైనందిన జీవితంలో తెలుగులోనే మాట్లాడాలని కోరారు. తెలుగు అత్యంత తీపియైన భాష అని, ఇందులో నైపుణ్యం సాధించడం మన బాధ్యత అని అన్నారు. మాతృభాష ద్వారానే మన సాహిత్యాన్ని, సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోగలమని, మాతృభాషను మరచిపోయిన వాడు తన ఉనికిని, సంస్కృతిని కోల్పోతాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలలుగా అమెరికాలో పురుషోత్తం రెడ్డి నిరంతరాయంగా అందించిన విద్యా సేవలను గుర్తిస్తూ స్థానిక ప్రవాస భారతీయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నారైలు మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి ఎల్లప్పుడూ సమాజ సేవలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ముందుంటారని కొనియాడారు. మానవతా దృక్పథంతో ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. అమెరికాలో ఉన్న తెలుగు పిల్లలకు ఆయన అందించిన విద్యా సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని ఆకాంక్షించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట, జూన్ 07 (విజన్ ఆంధ్ర)**



విశ్వభారతి విద్యానిలయం 2001-2002 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రం స్టార్ బ్యాంకెట్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ బాల్య స్నేహాలను, పాఠశాలలో గడిపిన అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు అందించిన విద్య, మార్గదర్శకత్వం తమ జీవితాల్లో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేసుకున్నారు. సమాజంలోని వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ ప్రస్తుత అనుభవాలను కూడాపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా పాఠశాలతో తమ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమ్మేళనాలను నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అలాగే ప్రస్తుత విద్యార్థులకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేయాలని సంకల్పించారు. ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి ఫొటోలు దిగుతూ తమ స్నేహ బంధాలను మరింత బలపరిచారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు శరత్చంద్ర శోభారాణి, ఇస్మాయిల్, కుమార్, మల్లికార్జున్, సైదులు, కృష్ణ, వెంకట కృష్ణమాచార్యులు, ఆస్మా, హరియా, కరుణాకర్ లతో పాటు పూర్వ విద్యార్థులు బషీర్, అభిషేక్, నవీన్,శ్రీను,అజిత్, రాజు ఉన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం
## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**బీబీనగర్, జూన్ 6 విజన్ ఆంధ్ర:**



కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి "ఏక్ పెడ్ మా కే నామ్" ప్రచార కార్యక్రమం సందర్భంగా బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)ను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ఎయిమ్స్ బిబినగర్ అధ్యాపక సభ్యులు, నర్సింగ్ అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే, ప్రకృతిని రక్షించడంలో సామూహిక బాధ్యత యొక్క ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా, సుస్థిరత, హరిత పద్ధతులు మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల సంస్థ యొక్క నిబద్ధతకు ప్రతీకగా జి. కిషన్ రెడ్డి ఎయిమ్స్ బిబినగర్ ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ఎయిమ్స్ బిబినగర్‌లో కొనసాగుతున్న మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. ఆయన ఉన్నతాధికారులతో సంభాషించి, సంస్థ యొక్క అభివృద్ధి, విద్యా కార్యకలాపాలు, ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు భవిష్యత్ ప్రణాళికల గురించి తాజా సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్యతో పర్యావరణ బాధ్యతను అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను ఈ పర్యటన నొక్కి చెప్పింది.

## ఈ నెల 10న కలెక్టరేట్ ముందు ధర్నా ను జయప్రదం చేయాలి



దేవరకొండ, జూన్ 7 (విజన్ ఆంధ్ర): పెరుగుతున్న ధరలను అరికట్టాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 10న కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తూము బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఐ దేవరకొండ మండల కౌన్సిల్ సమావేశము స్థానిక పార్టీ కార్యాలయంలో మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపి పాలనలో సామాన్యుడి బతుకు భారంగా మారిందన్నారు. ధరల నియంత్రణలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు పల్ల రంగారెడ్డి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకటరాములు, గంగిడి రాంరెడ్డి, నీల వెంకటయ్య, కిన్నెర యాదయ్య, జ్యోతి బస్సు, మాధవరెడ్డి, అంజయ్య, శీను, భారీములు, గోవర్ధన్, కె వెంకటయ్య, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్

పాల్గొన్నారని,వీరందరికీ పరీక్షలు నిర్వహించామని,మూడు రోజుల్లో రిపోర్టులు వచ్చిన తర్వాత ఎంతమందికి సమస్యలు ఉన్నాయో తెలుస్తుందని వెల్లడించారు.

**కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్...**

చండూరు మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ,స్టార్ హాస్పిటల్స్ వారు ఒక్కొక్కరికి రూ.10వేల విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ నిర్వహించడానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్స్ మేనేజర్ సుమన్, కోడి గిరిబాబు,కోడి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ్,కౌన్సిలర్లు బుషిపాక వాసు,కటకం రమేష్, తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,కొండ్రెడ్డి మధు, రాపోలు ప్రభాకర్,కర్నాటి శీను, చిలుకూరి అశోక్,గజ్జల కృష్ణారెడ్డి,సరికొండ వెంకన్న, నెల్లూరి శ్రీనివాసులు,పున్న సైదులు,పున్న ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

## పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : సర్వోత్తమ్ రెడ్డి

ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం కల్పిస్తున్నామని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్న ఆయన, ఆ గౌరవాన్ని ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తూ ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేర్చే బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. జులై చివరి నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అలాగే మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని సర్వోత్తమ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, చివ్వేంల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నోజు నర్సింహాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మురారి, కాంగ్రెస్ నాయకులు పత్తిపాక వేణుధర్, బానోతు బాలాజీ, దారావత్ మోహన్‌బాబు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, జూన్ 7 ( విజన్ ఆంధ్ర )**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య జన్మదిన వేడుకలను తుంగతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు మండల అధ్యక్షులు గుండగాని రాము తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మామిడి సోమయ్య కి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర స్థాయిలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని గుండగాని రాము పేర్కొ న్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఆయన నాయకత్వం ఆదర్శప్రాయమని కొనియాడారు. మామిడి సోమయ్య సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయు రారోగ్యా లతో మరిన్ని సంవత్సరాలు జర్నలిస్టు సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ,మండల కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, పత్రికాప్రతినిధులు పాల్గొని మామిడి సోమయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నడిగూడెం జూన్ 7 (విజన్ ఆంధ్ర)



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన కొత్తగా అర్హులైనవారికి రెండు లక్షల పెన్షన్లు ఇస్తామని, ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కార్డులు అందిస్తామని, అలాగే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు గొప్పగా ప్రకటించి, ఇప్పుడు ఆ హామీలను గాలి కొదిలేశారనిబిఆర్ఎస్ పార్టీ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్తీవ్రంగా విమర్శించారు. నడిగూడెంమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చడం లేదన్నారు. ఆవిర్భావ దినోత్సవం నాడు కొత్త పెన్షన్లు, హెల్త్ కార్డ్లు, పాత ఫిక్షన్ దారులకు 2000 నుంచి 4000 చేస్తామని. వికలాంగులకు 4000 నుంచి 6000 చేస్తామని. ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడిన పాల కులు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తకుండా కాలం వెళ్లదీస్తున్నారని మండిప డ్డారు. ప్రభుత్వ ప్రకటనలు నమ్మి, ఈ కొత్త పథకాల కోసం అర్హులైన పేద ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్కమ్ (ఆదాయం), క్యాస్ట్ (కుల) ధృవీకరణ పత్రాల కోసం వందలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని, పనులు మానుకుని ఆఫీసుల చుట్టూ తిరు గుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు పేద ప్రజల జేబులు ఖాళీ అవుతున్నా, ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తూ, సమాధానం చెప్పలేక 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కాలయాపన పక్కనబెట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్లు, ఆరోగ్య భద్రత కార్డులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## చదువుతోపాటు విద్యార్థులు క్రీడలలో రాణించాలి

నడిగూడెం, జూన్ 7 (విజన్ ఆంధ్ర )



చిన్నతనం నుండే విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ ఏర్పరచుకొని క్రీడల్లో రాణించాలని శారీరకంగా మానసికంగా ఆరోగ్యం తో పాటు ఉద్యోగ పరంగా మనిషి ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాసులు అన్నారు,గత 40 రోజులుగా మండల కేంద్రంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవికాల ఉచిత కబడ్డీ క్రీడల శిక్షణ ముగింపు కార్యక్రమం సందర్భంగా చైర్ పర్సన్ తిరుపతమ్మ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణం గా మొబైల్ గేమ్ టీవీలో సినిమా లకు బైక్ మీద వెళ్లడం విద్యార్థులు అలవాటు పడి మైదానంలోకి వచ్చి క్రీడలు ఆడటం రన్నింగ్ వాకింగ్ చేయడం మా మానేశారన్నారు, గతంలో ఎంతోమంది కబడ్డీ వాలీబాల్ క్రికెట్ చెస్ క్యారం బోర్డ్ కోకో లాంగ్ జంప్ ఐ జంప్, అనేక రకాల క్రీడలలో రాణించి గుర్తింపు పొంది ఎంతోమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలతో పాటు ఇతర రంగాలలో రాణిస్తున్నరని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మైదానంలో వచ్చి క్రీడలు ఆడాలని విద్యార్థులను కోరారు. గ్రామం తో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో ఉన్న క్రీడాకారులకు శిక్షణకు ఇచ్చి క్రీడలతోపాటు ఉద్యోగాలలో రాణించటానికి ఎంతగానో కృషి చేస్తున్నరు,వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరావును చైర్ పర్సన్ మరియు గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాసులు అభినందించారు. క్రీడల ప్రోత్సాహానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని చైర్ పర్సన్ సర్పంచ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ దున్న శ్రీకాంత్, ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, రియాజ్, ఇంతియాజ్, పల్లపు నాగేశ్వరరావు, గోపాల్,కరుణాకర్ విజయ్, దినేష్, హరీష్, మహేష్,గోపి, సమద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## 'జనంతో మాట - పల్లె బాట' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 07 ( విజన్ ఆంధ్ర ):



తాను నాయకుణ్ణి కాదు.. సేవకుణ్ణి అని చెప్పుకుని.. ఆచరణలో చూపించే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారమే ధ్యేయంగా... నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు 'జనంతో మాట – పల్లె బాట' అనే వినూత్న కార్యక్రమానికి వేములపల్లి మండలంలో తనకు సెంటిమెంట్ గా అచ్చొచ్చిన అమనగల్లు గ్రామం నుండి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీకే రాజశేఖర్ రాజు లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి వారం రోజులలో ఐదు రోజులపాటు ఎమ్మెల్యే స్వయంగా గ్రామాలలో పర్యటించి, పల్లెనిద్ర చేసి గ్రామస్తులతో సుదీర్ఘంగా చర్చించి,ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను సమస్యలు తెలుసుకోనున్నట్లు తెలిపారు. సేకరించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, సంక్షేమ పథకాలనుసమర్ధవంతంగా అమలు చేసేందుకు ఈ కార్యక్రమంఅనువుగా ఉంటుందన్నారు.కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, ప్రజల కష్టసుఖాలను సమస్యలనుక్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు జనంతో మాట – పల్లెబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వారంలో ఐదు రోజులు జనం మధ్య ఉండేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. శనివారం రాత్రి ఆమనగల్లులో నాయకులు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పల్లెనిద్ర చేశారు. తమ సమస్యలు తెలుసుకునేందుకు తాము ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి స్వయంగా తమ గ్రామానికి వచ్చి రాత్రి వేళల్లో తమతో ముచ్చటించి సమస్యలను తెలుసుకోవడం, నిద్రించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టటం పలువురికి ఆదర్శనీయమంటూ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పిల్లల సందీప్, ఉప సర్పంచ్ షాలెంరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కాంతారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో "హ్యాపీ సండే"

భువనగిరి జూన్ 7(డివిజన్ ఆంధ్ర):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమములో భాగంగా యోగ కార్యక్రమంను ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ పాల్గొని యోగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం లో వార్డు సభ్యులు ఏలే భువనేశ్వరి శివ కుమార్ , నాకోటి నగేష్ , మున్సిపల్ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇట్టి హ్యాపీ సండే కార్యక్రమంలో యోగ నిర్వహించినందుకు చాలా సంతోషకరంగా ఉందని, ప్రతి ఆదివారం కూడా అందరూ హ్యాపీగా ఇట్టి సండేని జరుపుకోవాలని, ఇట్టి యోగ కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రస్తుత యువతకు ఆసనాల గురించి కూడా వివరించడం జరిగిందని మరియు ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం కొరకు తప్పనిసరిగా కొంత సమయం వెచ్చించి యోగాలు చేసుకోవాలని ఆ విధంగా చేసుకుంటే మన ఆరోగ్యమును మనమే కాపాడుకున్న వారమవుతామని తెలిపారు.

## ఈనెల 10నకలెక్టరేట్ ముందు జరిగే సిపిఐ ధర్నాని జయప్రదం చేయాలి

### - జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, జూన్ 07,( విజన్ ఆంధ్ర ):



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 10న నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిర్వహించే ధర్నాకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ ధరలు పెరగక ముందే ఒక నెలలో ఆరుసార్లు డీజిల్,పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడం వలన సామాన్య ప్రజలపై పెను భారం పడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చినప్పుడు 74 రూపాయలు ఉన్నటువంటి పెట్రోల్ నేడు మూడంకల స్థాయిలో పెట్రో ధరలు పెరగడంతో రైతులపై, రవాణా వ్యవస్థ మీద భారం పడటంతోపాటు నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగినయన్నారు. అంతే కాకుండా అడుగుపిండి ఒక బస్తాకు 300 నుండి 400 రూపాయల వరకు పెరగడం వలన దాంతో పాటు డీజిల్ పెరగడం వలన గతం కంటే రైతులకు పెట్టుబడి ఎక్కువ పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి విధానాలు ఈ భారత దేశంలో సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు బ్రతికే ఒక భారంగా జీవనం గడుపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యూరియా యాఫ్ తీసుకొచ్చి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,యుద్ధ ప్రాతిపదిక పైన యూరియా యాఫ్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలన్నిటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు బస్కా పరమేష్,మద్దిరాల వేణుగోపాల్ రెడ్డి,రోష మురళి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన హాకీ శిక్షణా శిబిరం

చిట్యాల, జూన్ 07 (విజన్ ఆంధ్ర):



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యువజన క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత మార్చి 24న ప్రారంబమైన ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరం ఆదివారం నాటితో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. మన జాతీయ క్రీడ అయిన హాకీలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా విద్యార్థుల్లో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు పోటీతత్వాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ గ్రూప్ సౌజన్యంతో క్రీడాకారులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్, హాకీ స్టిక్స్, స్నాక్స్, అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్ర్ మంలో పల్లపు బుధుడు, కోనేటి యాదగిరి, పోలగొని స్వామి, పొలగోని నరసింహులు, ఉయ్యాల నరేష్, మందుగుల శ్రీనివాస్, గంగాపురం రాము, మర్రి కల్పన, మర్రి సంధ్య, జనగాం స్వామి, గంగాపురం వెంకన్న, జలపాల రాము, స్వాతి శ్రీనివాస్, ఈర్ల గోపాల్, పట్లా జనార్ధన్‌లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**నూతనకల్, జూన్ 07 (విజన్ ఆంధ్ర)**



మండల పరిధిలోని ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 – 2002 వరకు విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని దిర్శనపల్లి ఎక్స్ రోడ్ లోని సాయి సిద్ధార్థ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ తమ చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు.తమ చిన్ననాటి నుండి ఈనాటి వరకు జీవితంలో ఎదురైన కష్టనష్టాలను పాలు పంచుకొని తమ భావోద్వేగాలను వెలికి తీసి ఆప్యాయత అనురాగాలను పంచుకున్నారు. అనంతరం తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు లక్ష రూపాయల మినరల్ వాటర్ ప్లాంట్ ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, గ్రామ సర్పంచి గాదుదుల లింగరాజు యాదవ్,బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్,తంగళ్ళపల్లి జనార్ధన్, లింగాల వెంకట్, కొండ్ర మల్లారెడ్డి, యశ్వంత్,గడ్డం లింగయ్య, హరీష్,ఉపేందర్,విద్యాకుమార్, సరస్వతి,స్వరూప,లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరి హైమావతి మృతి బాధాకరం

**కోదాడ, ఆగస్టు 07 (విజన్ ఆంధ్ర)**



చిత్తూరి హైమావతి మృతి బాధాకరమని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమకుమారి వెంకటరత్నబాబు అన్నారు. ఆదివారం కోదాడలోని సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించిన చిత్తూరి హైమావతి పెద్దకర్మ కార్యక్రమంలో ఆమె పాల్గొని హైమావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎర్నేని కుసుమకుమారి మాట్లాడుతూ చిత్తూరి హైమావతి ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం హైమావతి కుమారుడు చిత్తూరి శ్రీనివాసరావుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, ప్రముఖ వ్యాపారవేత్త తాళ్లూరి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, బాడిశ రామారావు,జర్నలిస్ట్ బాదేరాము, అలీ, కమతం మురళి పాల్గొని చిత్తూరి హైమా వతికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## గోలి లక్ష్మమ్మకు ఘన నివాళులు

**నడిగూడెం, జూన్ 7 (విజన్ ఆంధ్ర):**



బృందావనం గ్రామం డాక్టర్ గోలి వెంకన్న తల్లి గోలి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మం, మరియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సరికొండ నాగరాజు, నడిగూడెం మండలం గౌరవ అధ్యక్షులు వీరబాబు, మరియు అధ్యక్షులు శ్రీరాములు, కోశాధికారి సైదులు, సీనియర్ వైద్యులు ప్రభాకర్, నాగేశ్వరావు,నరేష్, యలయ్య, శ్యామ్, నాగన్న, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్యాపేట జూన్ 07 (విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెంబర్ 2 ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1986-87 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ గ్రాండ్ హోటల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. నాటి రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు ఎన్. లక్ష్మయ్య, దేవయ్య, శంకరాచారి, రామమనోహరా చారి, శేషయ్య, విద్యార్థులు నగేష్, వెన్న శ్రీనివాస్ రెడ్డి, మోర ఉపేందర్, మారోజు రమేష్, డి. నిరంజన్, కటకం మల్లయ్య, శేషు మాధవి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

**పెన్ పహాడ్, జూన్ 07( విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఆదివారం టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వగ్గు సోమన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం సోమన్న మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుల శ్రేయస్సు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్ట్ పక్షపాతి, రాష్ట్ర జర్నలిస్టులందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ప్రతినిత్యం జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న మామిడి సోమయ్య కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల పాత్రికేయులు మీసాల నాగయ్య, షేక్ సయ్యద్ , కత్తి ఉపేందర్, పేర్ల గణేష్, నీలకంఠం జయరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**రామన్నపేట, జూన్ 7(విజన్ ఆంధ్ర )**



గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు, ప్రభుత్వ విప్, నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఆదివారం మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి , శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ మదర్ డైరీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, సర్పంచ్ కంచి మధుసూదన్ , గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## అశోక్ రాథోడ్ మాతృ మూర్తి మృతి చాలా బాధాకరం

**దేవరకొండ, జూన్ 7 (విజన్ ఆంధ్ర):**



దేవరకొండ నియోజకవర్గం లోని నెరడుగొమ్ము మండలం చర్ల తండా గ్రామానికి చెందిన గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ రాథోడ్ మాతృ మూర్తి మృతి చాలా బాధాకరం అని దీ=చా రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు. ఆదివారం అశోక్ రాథోడ్ మాతృ మూర్తి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## జిల్లా పూసల సంఘం " ఆత్మీయ సమ్మేళనం

**బీబీనగర్, జూన్ 7 (విజన్ ఆంధ్ర)**



జిల్లా అధ్యక్షుడు మర్రి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండల పూసల కుల నాయకులు, పెద్దలు, మహిళలు,తో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు జిల్లా అధ్యక్షుడు మర్రి వెంకటేశ్వర్ మాట్లాడుతూ... జిల్లా పూసల కుల స్థితిగతులపై, అనేక అంశాలను ప్రస్తావిస్తూ, కుల సంక్షేమం కోసం, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, సంక్షేమ ఫలాల ,సాధన కోసఓ, భవిష్యత్తులో అనేక కార్యక్రమాల నిర్వహిస్తానని తెలిపారు జిల్లా పూసల కుల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతారని సభాముఖంగా మాట్లాడారు.అదేవిధంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ, మండల కమిటీ పూసలు కులస్తులను , శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి,: పన్నీరు నాగరాజు. కోశాధికారి: శెని రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ : పన్నీర్ సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు: పన్నీర్ స్వరూప. సంయుక్త కార్యదర్శి : కోనేటి ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ : గుంటిపల్లి శంకరయ్య, గౌరవ అధ్యక్షుడు : గుంటు పల్లి కుమార్, పన్నీరు బాలకృష్ణ. పన్నీర్ భరత్.పాల్గొన్నారు.

## లోపాయికారి ఒప్పందం పెట్టుకునే పార్టీ బిజెపి : కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్



**భువనగిరి జూన్ 7(విజన్ ఆంధ్ర):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు కేంద్రమంత్రి కిషోర్ రెడ్డికి లేదని భువనగిరి పట్టణానికి చెందిన 22వ వార్డ్ కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాలింగం విగ్నేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా కేంద్రం వద్దు కొనకపోతే కేంద్ర మంత్రులను పొలిమేరలు దాటనివ్వ మని, దాటే ప్రయత్నం చేస్తే ప్రజల చేతిలో చెప్పు దెబ్బల పాలు అవుతారని, బి.ఆర్.ఎస్ పార్టీతో ప్రతి ఎన్నికల్లో లోపాయికారి ఒప్పందం పెట్టుకునే పొలిటికల్ బ్రోకర్ కిషన్ రెడ్డి అలాంటి వ్యక్తికి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి లేదు అని హెచ్చరించినారు.. కేంద్రం చేస్తున్న తప్పుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ప్రజలు అన్ని గమనిస్తు న్నారని,